# పిల్లల కొరకు బైబిలు

## బప ుమతులు

# అబ్రాహాముకు దేవుని వాగ్దానం

వ్రాసిన వారు: Edward Hughes

వివరించిన వారు: Byron Unger; Lazarus Alastair Paterson

ద త్తత చేస ుకు న్న వారు: M. Maillot; Tammy S.

అనువాద ము చేసినవారు: Paul Prabhakar P.

స మర్పించు వారు: Bible for Children

www.M1914.org

BFC
PO Box 3
Winnipeg, MB R3C 2G1
Canada



©2020 Bible for Children, Inc.

అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.






జలప్రళయం తరువాత చాలా కాలానికి ప్రజలు ఒక ప్రణాళిక వేశారు. "ఆకాశాన్నంటేంత పెద్ద గోపురంతో మనం ఒక గొప్ప నగరం కట్టేద్దాం

మనమంతా కలిసి అక్కడ ఎల్లప్పుడు
నివసిద్దాం" అని అన్నారు. ప్రతి ఒక్కరు
ఒకే భాష మాట్లాడారు.



3

తాను సృష్టించిన ప్రజలు ప్రపంచమంతటా
నివసించాలన్నది దేవుని కోరిక. అందుచేత
ఆయన ఒక విశేషమైన పని చేశాడు. అకస్మాత్తుగా
కొంతమంది ప్రజలు వేరుగా మాట్లాడారు. దేవుడు
వారికి కొత్త భాషలు ఇచ్చాడు.



4

ఒకే భాష మాట్లాడేవారంతా కలిసి వేరేచోటికి వెళ్ళిపోయారు. బహుశా
ప్రజలు తమకు అర్థంకాని వారిని చూసి భయపడి ఉంటారేమో. ఈవిధంగా
మనుష్యులు వేర్వేరు దేశాలను నింపేలా చేశాడు దేవుడు. వాళ్ళు విడిచిపెట్టిన
నగరం పేరు బాబెలు.



అంటే
గందరగోళం
అని అర్థం.

5

కొన్నేళ్ళ తర్వాత, కల్దీయుల
ఊరు అనే ప్రదేశంలో
దేవుడు అబ్రాము అనే
మనిషితో మాట్లాడాడు.
"ఈ దేశాన్ని విడిచి నేను
నీకు చూపించబోయే
దేశానికి వెళ్ళు" అని
ఆజ్ఞాపించాడు
దేవుడు.



6

అబ్రాము దేవుని మాట విన్నాడు. దేవుడు అతన్ని కనానుకు నడిపించాడు.
అతని భార్యయైన శారయి, తమ్ముడు కొడుకు లోతు కూడా అతని వెంట
వెళ్ళారు.

7

కనాను దేశంలో అబ్రాము, లోతు ఇద్దరూ
ధనవంతులయ్యారు. వాళ్ళకి చాలా పెద్ద
పశువుల మందలున్నాయి. అన్ని పశువులకు
సరిపోయినంత మైదాన ప్రాంతం అక్కడ లేదు.



8

లోతు మందలను కాచేవాళ్ళు అబ్రాము మందల కాపరులతో గొడవ పడ్డారు. “ఈలాంటి ఇబ్బందులు మనకు వద్దు, మనం విడిపోదాం. లోతూ, నీకు ఏ ప్రాంతం కావాలో ముందు నువ్వే కోరుకో” అన్నాడు అబ్రాము.



9

లోతు బాగా పచ్చని మైదానాలతో నగరాలు, గ్రామాలు ఉన్న ప్రాంతాన్ని ఎంచుకున్నాడు. అది చూడ్డానికి భలే ఉంది. అయితే ఆ నగరాలు చాలా చెడ్డవి/దుర్మార్గమైనవి.



10



లోతు వెళ్ళిపోయిన తర్వాత దేవుడు అబ్రాముతో మరలా మాట్లాడాడు. “ఈ కనాను దేశమంతటిని నీకు, నీ పిల్లలకు శాశ్వతంగా ఇస్తాను”. అబ్రాము శారయిలకు పిల్లలు లేరు. దేవుడు తన గొప్ప వాగ్దానాన్ని ఎలా నెరవేర్చాడు?

11



దేవుని యొద్దనుంచి ముగ్గురు మనుష్యులు అబ్రాము శారయి దగ్గరకు వచ్చారు. “మీకొక బాబు” పుడతాడు అని వాళ్ళుఅన్నారు. అందుకు శారయి నవ్వింది. ఆమె దేవుని సందేశాన్ని నమ్మలేదు. అప్పటికే ఆమె వయస్సు తొంభై ఏళ్ళు.

12



అబ్రాము ఇకమీదట అబ్రాహాము (హెచ్చించబడిన తండ్రి) గా పిలువబడుతాడని, శారయి “శారా” (యువరాణి) గా పిలువబడుతుందని దేవుడు చెప్పాడు.

13



సొదొమ గొమొఱ్ఱా అనే రెండు దుర్మార్గపు పట్టణాలను నాశనం చేస్తానని కూడా దేవుడు అబ్రాహాముకు చెప్పాడు. అబ్రాహాము తమ్ముని కొడుకు లోతు తన కుటుంబంతోపాటు సొదొమలోనే ఉంటున్నాడు.

14

లోతు దేవుని హెచ్చరికను
నమ్మాడుగాని అతని అల్లుళ్ళు
సొదొమను విడిచివెళ్ళడానికి
తిరస్కరించారు. ఎంత
దుఃఖకరం. వారు దేవుని
మాటను నమ్మలేదు.

15

కేవలం లోతు అతని ఇద్దరు కూతుళ్ళు
మాత్రమే సురక్షితంగా బయటపడ్డారు.
అగ్ని గంధకాలు ఆదుర్మార్గపు
పట్టణాలను కాల్చివేశాయి.



16

విచారకరమైన విషయం ఏమిటంటే
లోతు భార్య దేవుని హెచ్చరికను
పెడచెవినపెట్టి వెనక్కితిరిగి చూసింది.
ఆమె ఉప్పుస్తంబంగా
మారింది.



17

యెహోవా దేవుడు
అబ్రాహాము శారాలకు
ఇచ్చిన తన వాగ్దానాన్ని
నిలబెట్టుకున్నాడు.
ముసలితనంలో సరిగ్గా
దేవుడు చెప్పినట్లే
వారికొక కొడుకు
పుట్టాడు. ఇస్సాకు
పుట్టినపుడు వాళ్ళు
ఎంత సంతోషించారో!

18

బహుశా దేవుడు
తనకు తన సంతానానికి
కానాను దేశాన్ని శాశ్వతంగా
ఇస్తానని దేవుడిచ్చిన
వాగ్దానం గురించికూడా
ఆలోచించిఉంటాడు. దేవుడు
ఆవాగ్దానాన్ని కూడా
నెరవేర్చబోతున్నాడు.



దేవుడెల్లప్పుడు
వాగ్దానాలను
నెరవేరుస్తాడు.

19

అబ్రాహాముకు దేవుని వాగ్దానం

ఈ కథను మనము బైబిలులో

ఆదికాండము **11-21**

అధ్యాయములలో చూడగలము

"నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును"
కీర్తనలు 119:130

20

# ముగింప ు


4


60



ఈ బైబిల్ కథ మనలను సృష్టించిన అద్భుతమైన దేవుని గురించి తెలియజేస్తుంది. ఆయన ఎవరో తెలుసుకోవాలని దేవుడు నిన్ను కోరుకుంటున్నాడు. మనము చెడుపనులు జరిగించి పాపము చేశామని దేవునికి తెలుసు. పాపమునకు శిక్ష మరణము, కాని దేవుడు నిన్ను బహుగా ప్రేమించి నీ పాపశిక్షను భరించుటకు తన ప్రియకుమారుడైన యేసును సిలువపై మరణించుటకు పంపాడు. ఆ తరువాత యేసు మరణమును జయించి పరలోకమునకు వెళ్లాడు. నీవు యేసుని నమ్మి నీపాపములను క్షమించమని అడిగినయెడల ఆయన నిశ్చయముగా క్షమించి నీయందు నివసించును. నీవు ఆయనతో యుగయుగములు జీవించెదవు.

ఇది నిజమని నీవు నమ్మినట్లయితే దేవునికి ఈలాగు ప్రార్ధన చేయుము. ప్రియమైన దేవా, నీవు దేవుడవని నమ్ముచున్నాను. నా పాపములకొరకు యేసు మరణించి తిరిగిలేచెనని నమ్ముచున్నాను. దయతో నా పాపములను క్షమించి నా జీవితములోనికి వచ్చి యుగయుగములు మీతో ఉండుటకు నాకు నిత్యజీవమును ప్రసాదించుము. నీ బిడ్డగా జీవించుటకు మరియు నీకు లోబడుటకు నాకు సహాయము చేయుము. ఆమెన్!

ప్రతిదినము బైబిలు చదివి దేవునితో మాట్లాడుము.